

# ఫ్యామిలీ డిజిటల్ కార్డులు

- ❑ రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటికి ఒకే కార్డు
- ❑ ప్రతి నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టు
- ❑ ఇతర రాష్ట్రాల్లో అమల్లోని విధానాలపై అధ్యయనం
- ❑ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, సెప్టెంబర్ 23, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలి డిజిటల్ కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. రేషన్, ఆరోగ్య, ఇతర సంక్షేమ పథకాలన్నింటిని ఒకే కార్డు ద్వారా అందించాలని భావిస్తోంది. ఈ అంశంపై వైద్యారోగ్య, పౌరసరఫరాల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో ఇప్పటికే రాజస్థాన్, హర్యానా, కర్ణాటక రాష్ట్రాలు కార్డులు ఇచ్చినందున వాటిపై అధ్యయనం చేయాలని, వాటితో కలుగుతున్న ప్రయోజనాలు, ఇబ్బందులపై అధ్యయనం చేసి ఒక సమగ్ర నివేదిక రూపొందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. తెలంగాణ వ్యాప్తంగా ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని ఎంపిక చేసుకొని పైలెట్ ప్రాజెక్టు కింద ఈ ఫ్యామిలి డిజిటల్ కార్డులకు సంబంధించి కార్యాచరణ ప్రారంభించాలని ముఖ్యమంత్రి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా ఫ్యామిలీ డిజిటల్ కార్డులు ఉండాలని, ఈ కార్డులతో లబ్ధిదారులు ఎక్కడైనా రేషన్, ఆరోగ్య సేవలు పొందేలా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులో ప్రతి కుటుంబ సభ్యుని హెల్త్ ప్రొఫైల్ ఉండాలని, అది దీర్ఘకాలంలో వైద్య సేవలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆయా కుటుంబ సభ్యులు తమ కుటుంబాల్లో సభ్యుల కలయిక, తొలగింపునకు సంబంధించి ఎప్పటికప్పుడు కార్డును అప్‌డేట్ చేసుకునేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వ్యవస్థ మానిటరింగ్ కు జిల్లాలవారీగా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సమావేశంలో రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనరసింహ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, సంగీత సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్, ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జడ్ చోంగ్తూ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారంలో గంజాయి పట్టివేత

- ❑ ఓ ఇంట్లో దాచిన 10 కేజీల గంజాయి స్వాధీనం
- ❑ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో తనిఖీలు

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్సార్ కాలనీలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు బొల్లారం పోలీసులు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వైఎస్సార్ కాలనీలోని పూరిజగన్నాథ్ గుడి ఎదురుగా ఉన్న ఓ ఇంట్లో దాచి ఉంచిన సుమారు 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు .బొల్లారం పోలీస్ ఇన్స్పెక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసుల బృందం గత కొద్దిరోజులుగా నిఘా ఉంచి పక్కా సమాచారంతో ఆ ఇంటిపై దాడి చేశారు. పోలీసుల అదుపులో ఒరిస్సా కు చెందిన విజయలక్ష్మి, ఉమా అనే ఇద్దరు మహిళలు ఉన్నారు. గంజాయి సరఫరా గురించి మరింత సమాచారం కోసం వారినుండి పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని సంగారెడ్డి జిల్లా నుండి వచ్చిన అధికారులు



పరిశీలించారు. బొల్లారం ఇన్స్పెక్టర్ గంగాధర్ తోపాటు సబ్ ఇన్స్పెక్టర్ దశరథ్, ప్రవీణ్, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.






నవభూమి
తెలంగాణ
అనుబంధం
24 సెప్టెంబర్,2024 మంగళవారం పేజీలు:8
www.epaper.navabhoomi.in


# హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కసరత్తు

**హైదరాబాద్ - నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ ట్రాఫిక్ సమస్యకు ఫుల్ స్టాప్ కు కసరత్తు చేస్తోంది ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే జంట కమిషనర్ల పరిధిలో సమన్వయ కమిటీ ఏర్పాటు నిర్ణయం తీసుకుంది. 3 పోలీస్ కమిషనర్ల తో కలిపి సమన్వయ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ట్రాఫిక్ తో పాటు ఇతరత్రా సమస్యలపై సమన్వయ కమిటీ చర్చించనుంది. ట్రాఫిక్ నియంత్రణ రోడ్ల అభివృద్ధిపై ప్రధానంగా కమిటీ చర్చించనున్నట్లు తెలుస్తోంది. హెచ్‌ఎండీఏ, జీహెచ్‌ఎంసీ, హైడ్రా తోపాటు పోలీసు కమిషనర్లతో కమిటీ ఏర్పాటు రంగం సిద్ధం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం హైటెక్ కంపనీ లతో అనుసంధానం కానుంది కమిటీ. అయితే ఇదిలా ఉంటే.. హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ నేతృత్వంలో అత్యవసర భేటీ అయ్యారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో పోలీస్ కమిషనర్లు, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులు సమావేశమయ్యారు. GHMC పరిధిలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు కమిషనర్ ఆమ్రపాలి కాట.. మాన్సూన్ ఎనర్జన్సీ బృందాలను అప్రమత్తం చేసి వాటర్



లాగింగ్ పాయింట్ లా వద్ద నిలిచిన నీరును వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు కమిషనర్.. నిలిచిన వరద నీరులో మ్యాన్ హెూల్స్ ఓపెన్ చేయకూడదని ఎవరు నడవవద్దని ద్విచక్ర వాహనాలను నడపవద్దని ప్రజలకు కమిషనర్ సూచించారు. వర్షాల నేపథ్యంలో నగరవాసులు ఇంటి వద్దనే ఉండాలని అత్యవసరం ఉంటేనే బయటకు వెళ్లాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అత్యవసరమైతే జీహెచ్‌ఎంసీ హెల్ప్ లైన్ సంప్రదించాలని నగరవాసులకు సూచించారు కమిషనర్ ఆమ్రపాలి

# బాలికను వేధించిన యువకుడికి మూడేళ్ల జైలు

**రంగారెడ్డి-నవభూమిప్రతినిధి:** ప్రేమించాలంటూ ఓ బాలిక వెంటపడి అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి న్యాయస్థానం మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా విధించింది.




ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత బర్ల కథనం ప్రకారం.. ఉప్పల్ మండలం పాత నాగోల్ గ్రామానికి చెందిన మైనం కుమార్ (27) డ్రైవర్‌గా పనిచేస్తాడు. 2020లో ఓ బాలికను వెంబడించి ప్రేమించాలని వేధించాడు. ఆమె తిరస్కరించడంతో చరవాణి ద్వారా అసభ్యకర సందేశాలు పంపించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు నాగోల్ పోలీసులు కేసు నమోదుచేశారు. నిందితుడిని రిమాండుకు తరలించి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి ఎంకే పద్మావతి సోమవారం తుదితీర్పు వెల్లడించారు. బాధిత బాలికకు రూ.లక్ష పరిహారం మంజూరు చేశారు.

### ప్రియుడితో కలిసి భర్తను హత్య చేయించిన భార్య

**బాలానగర్-నవభూమి:** ప్రియుడితో కలిసి భార్య భర్తను హత్య చేయించిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు చేసుకుంది. సీఐ నాగార్జునగౌడ్ కథనం ప్రకారం.. బాలానగర్ మండలం పెద్దాయపల్లి గ్రామానికి చెందిన వడ్డెర పర్వతాలు, ఆయన భార్య అనసూయ స్థానిక చౌరస్తాలో టీకొట్టు నిర్వహించేవారు. భార్యాభర్తల మధ్య కొంతకాలంగా మనస్పర్ధలు ఉన్నాయి. ఈక్రమంలో టీకొట్టుకు సమీపంలోనే ఉన్న టిఫిన్ సెంటర్‌లో పనిచేసే రంగారెడ్డి జిల్లా కుల్కచర్ల గ్రామానికి చెందిన కుమ్మరి బాలరాజు అలియాస్ బాలకృష్ణ అలియాస్ కిట్టుతో అనసూయకు పరిచయం ఏర్పడింది. ఇది వివాహేతర సంబంధానికి దారితీసింది. తన భర్తను అంతమొందించాలని బాలరాజుతో కలిసి పథకం పన్ని ఈనెల 18న రాత్రి 9.30 గంటలకు బాలరాజు పర్వతాలును ఓ వెంచర్ దగ్గరికి తీసుకెళ్లి మద్యం తాగించాడు. పర్వతాలు మత్తులోకి వెళ్లాక బాలరాజు గొడ్డలితో నరికి హత్య చేసి వెళ్లిపోయాడు. పోలీసులు పర్వతాలు భార్య కాల్ డేటాను పరిశీలించి ఘటన జరిగిన రోజు బాలరాజు ఆమెకు ఫోన్ చేసిన విషయాన్ని గుర్తించారు. అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. ఇద్దరిని సోమవారం రాత్రి అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ వెల్లడించారు.

# గూడెం ఆంజనేయులు ముదిరాజ్ మృతి బాధాకరం

## తాలూకా ముదిరాజ్ సంఘం కన్వీనర్ మంగ వెంకటేష్, యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ

## అంత్యక్రియలకు ఐదువేల ఆర్థిక సహాయం







షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి : ఫరూక్నగర్ మండలం చౌలపల్లి కురువ గూడెం ఆంజనేయులు ముదిరాజ్ అయ్యవారిపల్లి వాగులో చేపల వేటకు వెళ్లి చిక్కుకొని ప్రమాదవశాత్తు చనిపోవడం అత్యంత బాధాకరమని షాద్నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం కన్వీనర్ మంగ వెంకటేష్ ముదిరాజు, తాలూకా ముదిరాజ్ సంఘం యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ఫరూక్నగర్ మండల్ అధ్యక్షులు కుడుముల బాలరాజు, కుల పెద్దలు పైలయ్య, చింతగూడెం అంజయ్య, రాములు, తంగేడు పల్లి శంకర్, కార్యవర్గ సభ్యులు గుడాల గిరిబాబు, అశోక్ చౌలపల్లి జంగయ్య చౌల్లపల్లి గ్రామస్తులతో కలిసి సోమవారం గవర్నమెంట్ హాస్పిటల్ లో బాలిక కుటుంబ సభ్యులను ఓదార్చారు. పోస్టుమార్టం జరిగే వరకు అక్కడే ఉండి చౌలపల్లి ఆంజనేయులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయంఅందజేయడం జరిగిందని తెలిపారు. సంఘం తరఫున తాలూకా ముదిరాజ్ సంఘం ఎల్లప్పుడు వారి కుటుంబానికి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ చెరువులు, కుంటలు నిండుకున్నాయని, ముదిరాజ్ మత్స్యకారులు తగు జాగ్రత్తలు పాటించలన్నారు. ఫరక్ నగర్ మండల అధ్యక్షులు కుడుముల బాలరాజు మాట్లాడుతూ ఆపద సమయంలో ఎల్లప్పుడూ, తాలూకా ముదిరాజ్ సంఘం బాధితులకు అండగా ఉంటుందని అన్నారు.

# ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ యూనియన్ కాళేశ్వరం జోన్ ఇంచార్జిగా గాదె రమేష్



**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి :** తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ కాళేశ్వరం జోనల్ ఇన్చార్జి గా గాదె రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జాయింట్ యాక్షన్ కమిటీ సమన్వయంతో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా టి.శివ ప్రసాద్, కార్య నిర్వాహక అధ్యక్షులుగా ఏ.రంజిత్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా సి.శ్రీదేవి రెడ్డి, కోశాధికారిగా రవి ఎన్నికయ్యారు.కాళేశ్వరం జోనల్ పరిధిలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా,మంచిర్యాల జిల్లా, పెద్దపెల్లి జిల్లా,ములుగు జిల్లా లు ఉన్నాయి. జిల్లాల పరిధిలో యూనియన్ కార్యకలాపాలను విస్తృతంగా నిర్వహించుటకు జోనల్ ఇన్చార్జిలను నియమించారు. 2005 నుంచి జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న సమీకృత సలహా పరీక్ష కేంద్రం (ఐ సి టి సి) లో కౌన్సిలర్ గా గాదె రమేష్ ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్నారు.కాళేశ్వరం జోనల్ ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా గాదె రమేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకంతో తాను యూనియన్ పటిష్టతకు,సభ్యుల సంక్షేమానికై పాటు పడుతానని అన్నారు.

## జిల్లాలో ప్రజావాణి ద్వారా వచ్చే దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా

# ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరించాలి

■ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ సెప్టెంబర్ 23 నవభూమి జిల్లా ప్రతినిధి-** జిల్లా లో ప్రజావాణి ద్వార వచ్చే దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కారించడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం లోని సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలిసి ప్రజల నుండి 179 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్యల పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. రైతు రుణమాఫీ, భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు రుణ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ వాసుచంద్ర , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి, ఆర్నకొండ డబల్ బెడ్ రూమ్

# ఇండ్లను వెంటనే పూర్తి చేయాలి

■ తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



**చొప్పదండి, సెప్టెంబర్ 23 (నవభూమి):** చొప్పదండి, ఆర్నకొండలో నిర్మాణంలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలంటూ భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. 200 మంది లబ్ధిదారులతో కలిసిబిజెపినాయకులు కార్యకర్తలు చొప్పదండి పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి చొప్పదండి తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చొప్పదండి మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 169 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి తొమ్మిది కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న డబల్ బెడ్ రూమ్ ల పనులు మధ్యలో నిలిపివేశారని అన్నారు. నాడు తెరాస, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుపేద లబ్ధిదారులకు తీరని అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నెల రోజులలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులు ప్రారంభించి లబ్ధిదారులకు న్యాయం చేయకపోతే గ్రామ గ్రామాన నిరాహార దీక్ష శిబిరాలు నిర్వహిస్తామని ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్ నవీన్ కుమార్ కు బిజెపి నాయకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేయాలని వినతి పత్రం సమర్పించారు. జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మొగిలి సారయ్య, జక్కుల శంకర్,రాజన్నల రాజు,కొలిమికుంట మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరగొని కిట్టు గౌడ్, గుండేటి శివకృష్ణ, తాడురీ రామకృష్ణ,జిట్ట కుమార్ , గుర్రం సమరసింహారెడ్డి, తాడురి శివకృష్ణ, పెద్ది వీరేశం,అనుకారి సాయికృష్ణ,చల్లఅనూష్,పొన్నల అజయ్ , లబ్ధిదారులు లక్ష్మి శారద విజయలక్ష్మి బోయిన శాంత, కడారి కనకమ్మ, మానుపాటి శాంత, మాచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం

■ బస్వాపూర్ గ్రామస్థులతో ర్యాలి నిర్వహించిన కార్యదర్శి రాకేష్




**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలంలోని మేడిపల్లి,బస్వాపూర్ గ్రామాలలో గల దుకాన యజమానులకు ప్లాస్టిక్ వినియోగించ వద్దని,పూర్తిగా నిషేధించ.బడినదని కార్యదర్శి రాకేష్ తెలిపారు.సోమవారం మేడిపల్లి, బాస్వాపూర్ గ్రామాలలో పలు దుకాణాలలో తనకీలు నిర్వహించి ప్లాస్టిక్ వాదద్దని తెలియజేసారు. అన్ని షాప్ లో యజమానులు ఇట్టి నిషేధాన్ని పాటించాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు, పాలతీన్ కవర్లు,ప్లాస్టిక్ గ్లాస్ లు,ప్లేట్స్ మొదలగునవి షాప్ లలో వినియోగిస్తున్నట్లు తెలిస్తే షాప్ యజమానికి 1000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.మళ్ళీ అదే విధంగా దొరికితే షాప్ లైసెన్సు రద్దు చేసి సీజ్ చేయడం జరుగుతుందన్నారు.గ్రామస్థులతో కలిసి గ్రామాలలో ప్లాస్టిక్ వద్దు - తట్టు సంచులే ముద్దు నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.దుకాణదారులు,వినియోగదారులు,గ్రామ ప్రజలు సహకరించి మన మేడిపల్లి గ్రామ పంచాయతీ ని కాటారం మండలం లోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి వ్యాపారస్తులును, గ్రామస్తులను కార్యదర్శి రాకేష్ కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్, పంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల నుండి 6 దరఖాస్తుల స్వీకరణ పరిష్కారానికి కృషి చేస్తాం

## తహసీల్దార్ గఫార్ మియా

**నర్సాపూర్ నవభూమి:** కౌల్చారం మండలానికి సంబంధించిన ప్రజావాణిలో దరఖాస్తులను సత్వరమే పరిష్కరించడానికీ అధికార యంత్రాంగం కృషి చేస్తుందని తహసిల్దార్ గఫార్ మియా స్పష్టం చేశారు. సోమవారం నాడు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమనికి ఆరు దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. భూ సమస్యలు పేరు మార్పిడిలు తదితర అంశాలపై వచ్చినటువంటి ఫిర్యాదులను పరిష్కరించాలని సిబ్బందికి సూచించినట్లు తహసిల్దార్ పేర్కొన్నారు. అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ (గజిని ) పట్టా పాస్ పుస్తకంలో పేర్లు మార్పిడి చేయాలంటూ దరఖాస్తు చేశారు. ప్రతి వారం నిర్వహించే ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలనితహసిల్దార్ గపార్ మియా అన్నారు

# ఆశ స్కాలర్ షిప్‌లకు దరఖాస్తు చేసుకోండి



**కారేపల్లి ,నవభూమి, సెప్టెంబర్ 23 :-** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు అందిస్తున్న స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోవాలని ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాషా (షేరు) మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, 6వ తరగతి నుండి ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థులకు రూ. 15 వేలు, డిగ్రీ విద్యార్థులకు రూ. 50 వేలు పీజీ విద్యార్థులకు రూ. 70 వేలు ఐఐటి విద్యార్థులకు రూ. 2 లక్షలు, ఐఐఎం విద్యార్థులకు రూ. 7 లక్షల 50 వేల చొప్పున సంవత్సరానికి అందచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు గత సంవత్సరంలో సాధించిన పరీక్ష ఫలితాల్లో 75 శాతం మార్కులు పొంది కుటుంబ వార్షిక ఆదాయం రూ. 3 లక్షల లోపు కలిగిన భారతీయ విద్యార్థులందరికీ ఈ స్కాలర్ షిప్ లకు చేసుకోవడానికి అర్హులన్నారు.

# ఆపదలో ఉన్న వారికి ఆపద్బాంధవు ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎమ్మెల్యే కెపి వివేకానంద్

**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 23( నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ నెహ్రూ నగర్ కు చెందిన యు. సోమిరెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు చలించి "ముఖ్యమంత్రి సహాయ నిధి" క్రింద 1,10,000/- రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు సోమిరెడ్డి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు.

# మహా గాయత్రి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**ఎల్బీనగర్-నవభూమి ప్రతినిధి:** మహా గాయత్రి కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం సోమవారం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిణ రోడ్ నెంబర్ 2 నుండి పార్క్ వరకు రహదారిలో వర్షం కారణంగా గుంతల మయంగా మారిన రోడ్లు ప్రయాణికులు ఇబ్బందులకు గురి అవుతున్నారు వారిని గమనించిన కమిటీ తక్షణమే జెసిబి సహాయంతో మట్టి పోసి రోడ్లను లెవలింగ్ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జనరల్ సెక్రెటరీ లింగం ఉపాధ్యక్షులు చుక్కా రెడ్డి కోశాధికారి మధు ఎగ్జిక్యూటివ్ మెంబెర్ వెంకటేష్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# హెచ్ఐవి,ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన సదస్సు

- 1097 సేవలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్.మౌనిక
- మద్దులపల్లి,గంటగుడెంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలు





**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** ఆరోగ్య సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1097 ను సద్వినియోగం చేసుకోవాలని కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక, మహాదేవపూర్ ఐసిటిసి కౌన్సిలర్ గాదె రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మద్దులపల్లి, కాటారం,గంటగూడెం గ్రామాల్లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలతో పాటు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలను కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మంతెన మౌనిక ఆధ్వర్యం లో నిర్వహించారు. ప్రజలకు రోగాల పట్ల అవగాహన పెంచడంతో







పాటు వారికి కావలసిన వైద్య సదుపాయాలను చికిత్సలను అందిస్తున్నామని కాటారం ప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ మౌనిక అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆరోగ్య శిబిరాలలో సుమారుగా 200 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. డ్రై డే కార్యక్రమాలను నిర్వహించారు. ఇంటి పరిసరాల లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చిన్న పిల్లలకు, సీజనల్ వ్యాధులకు సంబంధించిన విషయాలను సోదాహరణంగా వివరించారు. గర్భిణీలకు,బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి లక్షణాలు వ్యాప్తి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను ఐసిటిసి కౌన్సిలర్ గాద రమేష్ వివరించారు. ఈ కార్యక్రమం లో కాటా రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల,ఎంఎల్ హెచ్ పి డాక్టర్లు ప్రియాంక,గీత,పీహెచ్ఎన్ అన్నపూర్ణ,శారద,ఐసిటిసి గాదె రమేష్,హెల్త్ అసిస్టెంట్ కాపర్తి రాజు, తేజావత్ సమ్మయ్య, ఏఎన్ఎంలు నాగరాణి, సునీత,శ్యామల,ఆశా కార్యకర్తలు సుజాత,అరుణ,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం - ప్రజల ఆరోగ్యమే ముఖ్యం

- ప్లాస్టిక్ వాడకు - ప్రాణాలు తీయకు నినాదాలతో వీధుల గుండా ర్యాలీ నిర్వహించిన పంచాయతీ సిబ్బంది
- కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది వినూత్న వేషాధారణలో ప్రచారం





**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రమైన కాటారం గ్రామ పంచాయతీ వినూత్న రీతిలో ప్రచారాన్ని నిర్వహిస్తోంది. 17 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల తీరు అందరినీ ఆకట్టుకుంటుంది. కాటారం మండల పంచాయతీ అధికారి వీరస్వామి, కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ లు ఇరువురు కలిసి నిత్యం నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. దీంతో కాటారం గ్రామ పంచాయతీలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. సోమవారం గారెపల్లి పట్టణ ప్రధాన కూడలిలలో ఒక భూతం అవతారంలో నిలువెల్లా ప్లాస్టిక్ బాటిల్లను మెడలో వేసుకొని పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకు - ప్రాణాలు తీయకు అంటూ నినాదాలు చేస్తూ ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వద్దు - చేతి సంచులు ముద్దు.. ప్లకార్డులను చేతబూని ప్రచారాన్ని నిర్వహించారు. ఇంతకు ముందు పలు దుకాణాలలో,చికెన్ సెంటర్లలో పాలిథిన్ కవర్ల ను నిషేధం విధిస్తూ నోటీసు బోర్డులను ప్రదర్శన చేశారు. నిబంధనలను అతిక్రమించిన ఎడల 500 నుంచి 2 వేల రూపాయల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేయడంతో,ఇప్పటికే కాటారం మండలం లో ప్లాస్టిక్ వాడకం తగ్గిపోయింది. కాటారం గ్రామ పంచాయతీ నిర్వహిస్తున్న విస్తృత అవగాహన కార్యక్రమాలు ఇటు ప్రజలను, అటు అధికార యంత్రాంగాన్ని,వ్యాపారస్తులను ఆకర్షిస్తున్నాయి. ప్రజల కోసం పాటుపడే అధికారులు ఇలాగే కలకాలం ఉండాలని కాటారం గ్రామ పంచాయతీ ప్రజలు కోరుకుంటున్నారు.

# జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

- సిపిఎం కార్యవర్గ సభ్యులు

**చర్ల సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల%శీ% బిజెపి ప్రతిపాదిస్తున్న జెమిలి ఎన్నికలు అనే విధానం భారత దేశ ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టులాంటిదని జమిలి ఎన్నికల ఆలోచన ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం డిమాండ్ చేసింది. భారత రాజ్యాంగ స్ఫూర్తికి, సమైక్య రాష్ట్రాల స్ఫూర్తికి జమిలి ఎన్నికలు పూర్తి వ్యతిరేకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి పేర్కొన్నారు. సిపిఎం గాంధీ సెంటర్ శాఖ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు నియంతృత్వ పాలనకు బీజాలు వేయటానికి జమిలి ఎన్నికల విధానాన్ని బిజెపి తీసుకొస్తుందని సిపిఎం విమర్శించింది. రాష్ట్రాల హక్కులను కాలు రాస్తూ ప్రజాస్వామ్యకు విలువలకు తిలోదకాలు ఇచ్చేందుకు బిజెపి తీవ్రంగా



ప్రయత్నిస్తుందని బ్రహ్మాచారి పేర్కొన్నారు కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజకీయ గుత్తాధిపత్యం కోసం ఆరాటపడుతుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత రాజకీయ వ్యవస్థలో నియంతృత్తో పాలన సాధ్యం కాదని ప్రజలు దీన్ని అంగీకరించరని బిజెపి గుర్తించాలన్నారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా చైర్మన్‌గా జిఎల్ కుమార్



**నర్సాపూర్ నవభూమి :** జాతీయ మానవహక్కుల కమిటీ మెదక్ జిల్లా చైర్మన్ గా కొల్చారం మండలం రంగంపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ జి లక్ష్మణ్ కుమార్ నియ మిస్తూ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జి ఎల్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో అవినీతి అక్రమాలను బహిర్గతం చేయడం మానవ హక్కుల ఉల్లంఘనలను నిరోధించడానికి వాటిని కోర్టుకు తీసుకెళ్లడం. ఎన్‌హెచ్‌ఆర్‌సి ఆర్గనైజేషన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి నిస్వార్థంగా పని చేస్తానని అన్నారు.

కాటారం లో చెరువులకు హద్దులు నిర్ణయించాలి

# ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి: బిఆర్ఎస్ నాయకుడు జక్కు శ్రావణ్



**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** హైదరాబాదు తరహా లో హైడ్రా తరహాలో కాటారంలో కాడ్రా ను ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కు శ్రావణ్ కోరారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం అందజేశారు.కాటారం గ్రామ పంచాయతీ లోని అన్ని చెరువులకు హద్దులు నిర్ణయించాలని కోరారు. అలాగే తిమ్మన్నకుంటకు గల ఐదు ఎకరాల 26 గుంటల విస్తీర్ణ భూమి రోజు రోజుకు కబ్జాకు గురవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మినీ స్టేడియం ఏర్పాటుకు అప్పటి కలెక్టర్ భవేష్ మిశ్రా స్పోర్ట్స్ అథారిటీ నుంచి 30 లక్షల రూపాయల గ్రాంటును సైతం మంజూరు చేశారని గుర్తు చేశారు.ఆ నిధులు ఏమయ్యాయో కూడా తెలియట్లేదు అని జక్కు శ్రావణ్ ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తిమ్మన్నకుంట తో సహా అన్ని చెరువులకు హద్దులను నిర్ణయించి ఆక్రమణలకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని,అలాగే కాటారం లో కాడ్ర ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను జక్కు శ్రావణ్ కోరారు

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత

**జన్నారం, నవభూమి:-** మండలంలోని పోన్కల్ గ్రామానికి చెందిన కత్తెర లచ్చన్న ఆరు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ఇంటి పెద్ద మృతి చెందడంతో వారి కుటుంబ పరిస్థితి అగోమ్య గోచరంగా మారింది.సోమవారం బీజేవైఎం మండల అధ్యక్షులు ముడుగు ప్రవీణ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులని పరామర్శించి నిత్యావసర సరుకులు అందజేశారు.అయనవెంట పలువురు నాయకులు ఉన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమం

## ■ చిన్నారుల ఆరోగ్యస్థితి పై పరిశీలన: సూపర్వైజర్ శివరాణి





**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం ప్రతాపగిరి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం రోజున పోషణ అభిమాన్,పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతాపగిరి అంగన్వాడీ టీచర్ బజ్జూరి జ్యోతి ఆద్వర్యంలో ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు.గర్భిణీలు తీసు కోవాల్సిన పోషక నియమాలను వివరించారు.గర్భిణీలకు,బాలంతల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు పోషక విలువలు కలిగిన ఆహారం ఇవ్వాలని అంగన్వాడీ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నారులకు ఇవ్వాలన్నది ఈ పోషన్ అభిమాన్ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.పిల్లల బరువును కొలతలు చేసి వారికి ఎలాంటి పోషక పదార్థాలు ఇవ్వాలో అవగాహన కల్పించారు.పిల్లలు వయసుకు తగ్గట్టుగా బరువు ఉండాలి అని సూచించారు.మాతా,శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందని సూపర్ వైజర్ శివరాణి అన్నారు.ఇందు కోసం ప్రతి సంవత్సరం పోషణ్ అభిమాన్ పేరిట మాస ఉత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు.సెప్టెంబర్ మొదటి వారం నుండి చివరి వారం వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు.ఈ కార్య క్రమంలో సూపర్ వైజర్ శివరాణి,ప్రతాపగిరి అంగన్వాడీ టీచర్ బజ్జూరి జ్యోతి,ఏఎన్ఎం సుజాత,ఆశా వర్కర్ స్వరూప,అంగన్వాడి వెల్ఫర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలి

## ■ ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రామిల్ల రాజబాపు

**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్ పరిధి లోని కాటారం,మహాదేవపూర్, పలిమల,మహముత్తారం,మలహర్ మండలాలలో గల మద్యం దుకాణాలు సిండికేట్ గా మారి అధిక ధరలకు విక్రయించడమే కాకుండా,బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ సామాన్యుల రక్త మాంసాలను పీల్చి పిప్పి చేస్తున్నారని కాటారం మండలానికి చెందిన సామాజిక కార్యకర్త రామిల్ల రాజబాబు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు ప్రజా వాణిలో ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు.కాటారం మండల కేంద్రంలోని తెలంగాణ వైన్స్,శ్రీనివాసా వైన్స్ పేరిట రెండు దుకాణాలను ఒకే చోట ఏర్పాటు చేసి,నిబంధనలకు విరుద్ధంగా దుకాణ యజమానులు వ్యవహరిస్తున్నప్పటికి, ప్రభుత్వ యంత్రాంగం పట్టించు కోకపోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. తెలంగాణ వైన్స్ రిటైల్ అమ్మకాలు కొన సాగిస్తుండగా,పక్కనే ఏర్పాటు చేసిన శ్రీనివాసా వైన్స్ లో బెల్ట్ షాపులకు అమ్మకాలు కొనసాగిస్తూ, స్టిక్కరింగ్ వేసి బాహటంగానే ఆటోలలో అమ్మకాలు చేపట్టడం జరుగుతున్న చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు.మండలం లోని మద్యం దుకాణాల నుంచి బెల్ట్ షాపులకు దర్జాగా అదనంగా 20 రూపాయల నుంచి 30 రూపాయల వరకు అమ్మకాలు కొనసాగించడం వల్ల సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు.తాజాగా కాళేశ్వరం మద్యం దుకాణాలలో కల్తీ జరిగి అపరిశు



భ్రమైన బీర్లు అమ్మకాలు చేశారని బాధితులు అక్కడి దుకాణ యజమానులతో మొరపెట్టుకున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులలో చలనం రాక పోవడం శోచనీయమని పేర్కొన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సత్వరమే స్పందించి మద్యం దుకాణాల అక్రమాలు అరికట్టాలని రామిల్ల రాజబాబు కోరారు.బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించు కొక పోవడం శోచనీయమని అన్నారు.ఆమ్యామ్యాలకు ఆశపడి అధికారులు చూసి చూడనట్టు ఉండటం వల్ల, ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందనీ అన్నారు. నాణ్యమైన సరుకు అందుబాటులో ఉంచాలని, సామాన్యులు దినసరి కూలీలు తాగే ఓసి,ఐబి బ్రాండ్ విస్కీలను అందుబాటులో ఉంచాలని రామిల్ల రాజబాబు జిల్లా కలెక్టర్ కు విన్నవించిన వినతి పత్రంలో కోరారు.

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 23 ( నవభూమి):** భీమారం మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ మండలంలోని అంకుషాపూర్ బూత్ 126, కొత్తపెల్లి 129, మద్దికల్ 130, భూతులలో సభ్యత్వ నమోదు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాడెం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుర్గం జెనార్దన్, మండల సభ్యత్వ కోకన్వీనర్లు ఆకుదారి శంకర్, ఏల్పుల సతీష్, శక్తికేంద్రం కన్వీనర్ సెగ్గెం మల్లేష్, ఆకుదారి మల్లేష్, చెంద్రయ్య, మధు, మహిళ మోర్చ అధ్యక్షురాలు మేడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి డిమాండ్



**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ,ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏ లు, పిఆర్ సీ ని వెంటనే ప్రకటించాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిటిఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి డిమాండ్ చేశారు. తేదీ.23/9/2024 సోమవారం రోజున డిటిఎఫ్ కాటారం మండల కమిటీ అధ్యక్షులు పి.రాజేశం ఆధ్వర్యంలో మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంతో ఆవేదనతో పెండింగ్ డిఏ ల కొరకు ఎదురుచూస్తూ నిరాశ చెందుతున్నారని, గత ప్రభుత్వంలో మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయు లకు విద్యారంగ సమస్యలతో పాటు ఆర్థికపరమైన అంశాలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. జిల్లా లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో చాలా ఇబ్బందులు అవుతున్నాయని,వెంటనే తాత్కాలిక ప్రాతిపదికన విద్యా వాలంటీర్లను నియమించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టో లోనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాలను లేకుండా చూడాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మణ్ నాయక్,రాజునాయక్, సంజీవరెడ్డి,మోహన్ లతో పాటు సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## నోటీసులు జారీచేసిన రెవిన్యూశాఖ





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 23( నవభూమి):** భీమారం మండల కేంద్రంలోని ఊర చెరువు ని అనుకోని వున్న షెటర్ లకు మరియు ఇండ్లకు నోటీసులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్ సురేందర్, రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ రంజిత్, రికార్డు అసిస్టెంట్ సంతోష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదు ప్రక్రియను పరిశీలించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట సెప్టెంబర్ 23 నవభూమి:** దమ్మపేట మండలం రాచూరుపల్లి మల్కారం పంచాయతీలలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు ప్రక్రియను సోమవారం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పరిశీలించి మహిళా నాయకులకు పలు సూచనలు చేశారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

■ ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** మహబూబాబాద్ రూరల్ రెడ్యాల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్ లో సామజిక అంశాల పై విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు నూతన చట్టాల గురించి, సైబర్ క్రైమ్, గంజాయి,తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు డిఎస్పీ గారు చేతుల మీదుగా వాలీబాల్, క్రికెట్ కిట్స్, క్యారం బోర్డు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో సీఐ సరవయ్య, ఎస్. ఐ దీపిక, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

■ చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. సోమవారం సాయంత్రం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ చిన్నగూడూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.లి ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ రెస్పాండ్ టైం ఎక్కువ సమయం పట్టకుండా చేరుకునే విధంగా పని చేయాలనీ అన్నారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు ఆరాతీశారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5%ం% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. రిసెప్షన్ వర్టికల్ లో భాగంగా పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. సిబ్బంది కి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలి అని సూచించారు.

ఈ కార్యక్రమంలో తొర్రుర్ డిఎస్పీ సురేష్, మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్, ,ఎస్సై ఝాన్సీ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులుగా మెంగార్తి అనిల్ కుమార్

■ రైతు సమస్యలపై నిరంతర పోరాటం

■ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



**మెదక్ ప్రతినిధి నవభూమి-** మెదక్ జిల్లా రైతుల సమస్యలపై పార్టీలకు అతీతంగా కృషి చేస్తానని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు గా మెంగార్తి అనిల్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మెదక్ జిల్లా కేంద్రంలోని శ్రీ కోదండ రామాల యంలో భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మెదక్ జిల్లా నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గాన్ని ఎన్నిక చేశారు. భారతీయ కిసాన్ సంఘ్ మెదక్ జిల్లా అధ్యక్షులు గా మెంగార్తి అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి గా రాజేశ్వర్ రెడ్డి, కోశాధికారిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గా లింగం, నాగోజి, కార్యదర్శి గా మైసయ్య, సహాయ కార్యదర్శి గా నర్సింలు, యువ ప్రముఖులు గా భాను, చందర్ యాదవ్, మార్కెట్ అసోసియేట్ గా సుభాష్,విద్యుత్, రెవెన్యూ లు గా నాగరాజు గౌడ్, లక్ష్మారెడ్డి,పాడి పరిశ్రమకు బండి గోపాల కృష్ణ,రాం చంద్రం, సత్యనారాయణ, రేఖమయ్య, కృష్ణ,ఉపాధి హామీ కు సుదర్శన్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా బాధ్యతలు అప్పగించడం ఆనందంగా ఉందని రైతుల సమస్యలపై కార్యవర్గ సభ్యుల సహకారం తో పార్టీలకు అతీతంగా ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాల రైతులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులపై చర్యలు చేపట్టాలి



(మంచిర్యాల 23 సెప్టెంబర్ నవభూమి) బెల్ట్ షాపుల నిర్వహించే వారిపై చర్యలు చెపట్టాలని సోమవారం మంచిర్యాల జిల్లా ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎఓ రాజేశ్వర్ వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ మంచిర్యాల్ జిల్లా లోని చాలా గ్రామాలలో, మారుమూల పల్లెలలో బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుందని అన్నారు. పుట్టగొడుగుల్లా బెల్ట్ దుకాణాలు తెరుస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా బెల్టు షాపులు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి బెల్టు షాపుల దందాను అరికట్టి,బెల్టు షాపులు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా ప్రచార కమిటీ నాయకులు జంగపెల్లి రామస్వామి, తాళ్ళపెల్లి చంద్రశేఖర్, నందిపాటిరాజు గుండారపు సతీష్, మాదాసు రాజు,సది పాల్గొన్నారు.

## 317జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను స్థానిక జిల్లాలకు పంపాలి

### ఎస్టియు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్



మెదక్ ప్రతినిధి నవభూమి- మెదక్ జిల్లాలో 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులను వెంటనే బేషరతుగా వారి వారి స్థానిక జిల్లాలకు పంపే విధంగా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు రాజగోపాల్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెదక్ మండలంలోని మాచవరం, రాజ్ పల్లి మక్త భూపతిపూర్, ఆవుసులపల్లి వివిధ పాఠశాలల్లో ఎస్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉపాధ్యాయులు 317 జీవో ద్వారా స్థానికత కోల్పోయి ఇక ఎన్నటికీ మా స్థానాలకు మేము వెళ్లే పరిస్థితి లేదని మానసికంగాకృంగిపోయి బోధనపై సరిగా దృష్టి పెట్టలేకపో తున్నారన్నారని అన్నారు. ఇటీవల మంత్రివర్గ ఉప సంఘానికి దరఖాస్తు చేసుకున్న అందరూ ఉపాధ్యాయ బాధితులకు వెంటనే పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఉద్యోగఉపాధ్యాయులకు ఆమోదయోగ్యమైన పిఆర్ సి ని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. వెంటనే పదివేల పిఎస్, హెచ్ఎం పోస్టులు సృష్టించి ఎస్జీటీ (బీఈడీ) ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఆర్థిక కార్యదర్శి కిష్టయ్య,, జిల్లా నాయకులు అశోక్,వేణుగోపాల్, ఎల్లం ,అరుణ్ కుమార్, దిలీప్ కుమార్, దుర్గరాములు, మల్లేష్ ,మండల శాఖ అధ్యక్షులు నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన

# వీర తెలంగాణ సాయుధ పోరాట శౌర్య యాత్ర

■ ప్రజానాట్యమండలి కళాకారులు వీర తెలంగాణ సాయుధ పోరాటం నాటక ప్రదర్శన ప్రజలను ఎంతో ఆకట్టుకున్నారు

వీపనగండ్ల సెప్టెంబర్ 24 నవభూమి- వనపర్తి పట్టణంలో దాచే లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా శౌర్య యాత్ర ఘనంగా జరిగింది,ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ,,, వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొన్ని రాజకీయ పార్టీలువక్రీకరిస్తున్నాయని అన్నారు. ఇది భూమికోసం భుక్తి కోసం ఎట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన పోరాటమని గుర్తు చేశారు. కుల మతాలకు అతీతంగా భూస్వామ్య విధానంపై సామాన్య రైతులు చేసిన తిరుగుబాటు అని పేర్కొన్నారు. ఈ మహత్తర పోరాటంలో రజాకారుల దాడులలో 4500 మంది వీరులు ప్రాణ త్యాగం చేశారని గుర్తు చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు మాట్లాడుతూ,, వీర తెలంగాణ సాయుధ పోరాటం లో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజలకు స్వేచ్ఛ వాయువులు అందించిన పోరాటం సాయుధ రైతాంగ పోరాటం అని పునరుద్ఘాటించారు. సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ మాట్లాడుతూ,, మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్రాలు ఆనాటి వీరుల త్యాగఫలమని కొనియాడారు. వీర తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని,స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ సాయుధ పోరాటం నాటకం సబికులను ఎంతగానో ఆకట్టుకున్నది,ఈ కార్యక్రమానికి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు అధ్యక్షత వహించగా, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు కట్ట నరసింహ వేముల ఆనంద్, అదేవిధంగా, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాజుగారు, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రం సాగర్, డప్పు స్వామి, ఎస్ టి ఎస్ సి మానిరింగ్ కమిటీ జిల్లా నాయకులు గంధం నాగరాజు, పిఎన్ఎం నాయకులు కాకం ఆంజనేయులు, శివ, వెంకటస్వామి వెంకటేష్ , భగత్ నాగరాజు,ప్రముఖ వాగ్గేయకారుడు రాజా రాంప్రకాష్ మరియు కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.









## ఉమ్మడి రంగారెడ్డి ఎమ్మెల్సీ మాజీ మంత్రి డాక్టర్ పి మహేందర్ రెడ్డికి

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య





చేవెళ్ల సెప్టెంబర్ 23 నవభూమి- ఆర్సి ఇంచార్జ్ జూబ్లీహిల్స్ నివాసంలో మాజీ మంత్రివర్యులు,ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య శనివారం సోమవారం నగరంలోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్చారు సమర్పించి శాలువలతో సన్మానించాలి ఈ కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు

## 30 తేదీన ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే

# పిడిఎస్‌యు బహిరంగ సభని జయప్రదం చేయండి

చర్ల సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో పి.డి.ఎస్.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. భారత విద్యార్థి ఉద్యమాలకు పి.డి.ఎస్.యు దిక్సూచిలా నిలిచిందని 50 ఏళ్ల లో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ విద్యార్థుల హక్కుల కోసం శాస్త్రీయ విద్య సాధన సమసమాజ స్థాపనే ధ్యేయంగా పి డి ఎస్ యు పోరాడిందని పి.డి.ఎస్.యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ, భద్రాచలం డివిజన్ కార్యదర్శి మునిగేలా శివ ప్రశాంత్ తెలిపారు. సోమవారం చర్ల ప్రభుత్వ జూనియర్ కలేజీలోపి.డి.ఎస్.యు50 వసంతాల స్వర్ణోత్సవాలను పురస్కరించుకొని పోస్టర్ ఆవిష్కరణ సదస్సు నిర్వహించటం జరిగింది. సందర్భంగా కాంపాటి పృథ్వీ,మునిగేలా శివ ప్రశాంత్మాట్లాడుతూన కృల్భరి శ్రీకాకుళం గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో కత్తుల వంతెన పై నెత్తుటి కవాతు చేసిన పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, కోలాశంకర్, రంగవల్లి చేరాలు, రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురునుధార పోశారని గుర్తు చేశారు. పి డి యస్ యు ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు అధిక ఫీజులకు వ్యతిరేకంగా ఆశ్రిత పక్షపాతం అవినీతికి వ్యతిరేకంగా కుల మహిళలపై దాడులు సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై పెండింగ్ స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ కై సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని వారు తెలిపారు

# తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ చేసిన దోషులను శిక్షించాలి: టీడీపీ



**జూలురుపాడు, సెప్టెంబర్ 23 ( నవభూమి )** భారత దేశంలో ఖ్యాతి గాంచిన తిరుపతి లడ్డు ప్రసాదం కల్తీ చేయటం కలియుగ దైవానికి కళంకం ఆపాదించడం మహా అపచారమని బాధ్యులైన దోషులను కఠినంగా శిక్షించాలని తెలుగు దేశం పార్టీ ఖమ్మం పార్లమెంటరీ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు అరెం రామయ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో గడచిన ఐదెండ్లలో దుర్మార్గపు పరిపాలన చేసిన వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని శాఖలను భ్రష్టు పట్టించారని చివరకు పవిత్రమైన దేవాలయాలను సైతం వదిలి పెట్టకుండా అవినీతి తో కలుషితం చేశారని దానికి ప్రత్యక్ష ఉదాహరణే తిరుపతి లడ్డు ప్రసాద వ్యవహారమని దుయ్యబట్టారు. ఆ దేవ దేవుడు వేంకటేశ్వరుడు ఆశీస్సుల తోనే మరలా రాష్ట్రాన్ని కాపాడటానికి చంద్ర బాబు కు ముఖ్య మంత్రి యోగం కల్పించారని అన్నారు. ఈ సమావేశంలో తెదేపా ఏనుకూరు మండల నాయకులు తాళ్లూరి అప్పారావు, తుమ్మల పల్లి వెంకటేశ్వర్లు,వడ్డే వెంకట నారాయణ,రోకటి బాబు,పెంట్యాల వీర బాబు, రమేశ్, కౌశిక్ పాల్గొన్నారు.

# ఇంటి స్థలాన్ని ఆక్రమించి దళితుడు జయరాజు మృతికి కారుకులైన వారిపై చర్యలు తీసుకోవాలి

**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 23-** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం రామచంద్రాపురం గ్రామంలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యుల ఇల్లు ఇంటి స్థలాన్ని ఆక్రమణ చేస్తూ జయరాజు మరణానికి కారణమైన అడపా శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని మాల మహానాడు గౌరవ సలహాదారు లు గుంతెటి వీరభద్రం లింగాల రవికుమార్ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు మరియు నాయకులు డిమాండ్ చేశారు రామచంద్రాపురం గ్రామం వెళ్లి చింతపల్లి జయరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఇల్లు ఇంటి స్థలాన్ని పరిశీలించారు అనంతరం పోలీసు రెవెన్యూ అధికారులను కలిసి జయరాజు కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ పెరుమాళ్ళపల్లి భాస్కర్ జమ్మి వీరబాబు తదితరులు పాల్గొన్నారు





# ప్రతి బీజేపీ కార్యకర్తకు అండగా ఉంటా

- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- మహాదేవపూర్,కాటారం మండలాల్లో పలు బాధిత కుటుంబాలను పరామర్శ

**కాటారం,సెప్టెంబర్ 23 నవభూమి ప్రతినిధి:** కాటారం,మహాదేవపూర్ మండలాల్లో ఆదివారం రోజున కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల కాలంలో మరణించిన బాధిత కుటుంబాలకు వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. కాటారంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి,భూపాలపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు నిశిధర్ రెడ్డి,కాటారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండం మల్లారెడ్డి ల ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. గారెపల్లి చౌరస్తా నుండి ఒగ్గు కళాకారుల డప్పు వాయిద్యాల తో బీజేపీ కార్యకర్తలు మంత్రి నీ ర్యాలీగా చల్ల నారాయణ రెడ్డి ఇంటివద్దకు తీసుకెళ్ళారు. మంత్రి బండి సంజయ్ అక్కడే భోజనం చేసి,పలు గ్రామాల ప్రజలు కొన్ని సమస్యల పై మంత్రి దృష్టికి తీసుకెల్లగా సానుకూలంగా స్పందించారు. కొంతమంది సమస్యల పై వినతి పత్రాలు సమర్పించారు.వివిధ పార్టీల నుండి కొంతమంది మంత్రి సమక్షంలో బీజేపీ పార్టీ లోకి చేరారు. మంత్రి బండి సంజయ్ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.అనంతరం కొత్తపల్లి గ్రామానికి చెందిన బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్ వాళ్ళ తండ్రి మూడు రోజుల క్రితం మరణించగా మంత్రి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. బీజేపీ పార్టీ లో అంకిత భావంతో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని,కార్యకర్త బాధపడుతుంటే చూసి ఊరుకునే పార్టీ బీజేపీ పార్టీ కాదని,తప్పకుండా ప్రతి కార్యకర్తకు బీజేపీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.అనంతరం ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి కుమారుడు ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అనంతరం మహాదేవపూర్ మండలంలో పర్యటించారు.బొమ్మపూర్ క్రాస్ వద్ద మహాదేవపూర్ మండల బీజేపీ పార్టీ కార్యకర్తలు మంత్రి బండి సంజయ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. మహాదేవాపూర్ మండల బీజేపీ నాయకుడు మంతెన రాజేందర్ ఇటీవల పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో గుండె పోటు తో మరణించగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి,వారికి ఆర్థిక సహాయం అందించారు.బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ను వేగవంతం చేయాలని,వచ్చే ఎలక్షన్ లో రాష్ట్రంలో బీజేపీ పార్టీ అధిక మెజారిటీతో రావాలని కార్యకర్తలకు పిలుపును ఇచ్చారు.మహదేవపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం దేవాలయ పనులను పరిశీలించారు.ఏజెన్సీ ప్రాంతమైన భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపుర్,కాటారం మండలాల్లో పర్యటనకు వచ్చిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పోలీస్ లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్య క్రమంలో పెద్దపల్లి జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి,భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు నిషిదర్ రెడ్డి,బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి,బొమ్మణ భాస్కర్ రెడ్డి,కాటారం మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు బండం మల్లారెడ్డి, మహాదేవపూర్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీధర్,ఫిల్మ్ సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గం తిరుపతి,పూసాల రాజేంద్రప్రసాద్,అంకయ్య, పిల్లమర్రి సంపత్,సూరం మహేష్ రెడ్డి, బొల్లం కిషన్,బీజేపీ పార్టీ కార్యకర్తలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.













# జిల్లా పరిషత్ పాఠశాలలో క్రీడా దుస్తుల వితరణ

- దాత మందా రంజిత్‌ను అభినందించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 23 (నవభూమి )** జిల్లా లోని జూలురుపాడు, చంద్రుగొండ, అన్నపురెడ్డి పల్లి మండలాల ఉన్నత పాఠశాల స్థాయి జోనల్ క్రీడా పోటీలు మంగళ వారం నుంచి ఎర్రగుంట పాఠశాలలో జరగబోతున్నాయి. దానికి గాను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పాల్గొనే క్రీడాకారుల జట్టుకు క్రీడా దుస్తులను భగత్ సింగ్ న్యూ కాలనీ కి చెందిన మంద నరసయ్య మనవడు,మంద పుల్లయ్య కుమారుడు జే ఎన్ టి యు హైదరాబాద్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మందా రంజిత్ కుమార్ అందించి సహృదయత ను చాటుకున్నారు.గతం లో క్రికెట్ క్రీడా పోటీలు సైతం నిర్వహించి క్రీడా కారులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తప్పెట లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ పాఠశాల లో జరిగే ప్రతి కార్య క్రమంలో మండల ప్రముఖులు సహాయం అడిగిందే తడవుగా స్పందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా క్రీడా దుస్తులు బహూకరించిన మందా రంజిత్ కుమార్ ను అభినందించారు.భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాగ స్వాములు కావాలని,జిల్లా స్థాయిలో పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా జరిగే కృషి లో కలసి నడుద్దామని పిలుపు నిచ్చారు.

